క్లుప్తంగా

అంకిరెడ్డిపాలెంలో టీడీపీ రౌడీమూకల దాడి

దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత



గుంటూరు రూరల్: అంకిరెడ్డిపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్‌ను కొందరు రౌడీ మూకలు అలజడి సృష్టించి ప్రజలను భయ భ్రాంతులకు గురిచేయాలని చూశారు. దీంతో వెంటనే స్పందించిన ప్రజలు వారికి దేహశుద్ధి చేశారు. గుంటూరు, వెంగళాయపాలెం గ్రామాలకు చెందిన కొందరు రౌడీ మూకలు పూటుగా మద్యం సేవించి అంకిరెడ్డిపాలెంలో జరుగుతున్న పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చారు. మద్యం మత్తులో పోలింగ్ కేంద్రం సమీపం లోని ఖాళీస్థలాల్లోగల గడ్డి చెత్తకు నిప్పంటిం చారు. దీంతో గాలికి నిప్పు చెలరేగి చుట్టుప క్కల ఇళ్ళపైకి వచ్చింది. సమీపంలోని చిల్లరకొ ట్టుకు సైతం అంటుకుంది. నిప్పంటించి జై పెమ్మసాని అంటూ ఆకతాయిలు పోలింగ్ కేం ద్రంలోకి జొరబడపోతుండటంతో స్థానికులు సుమారు 40 మంది రౌడీ ఆకతాయిలను అడ్డు కున్నారు. అందినవారికి అందినంత దేహశుద్ధి చేశారు. దీంతో రౌడీ మూకలు పరారయ్యారు. వారిలో సుమారు 10 మందిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. గతంలో ఎన్నడు తమ గ్రామంలో ఎటువంటి అల్లర్లు లేవని కావాలని టీడీపీ నాయకులు, పెమ్మసాని అనుచరులు రౌడీ మూకలను తమ గ్రామంపైకి దాడిచేయిస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. ఓడిపోతున్నామని అక్కసుతో రౌడీ మూకలతో అల్లర్లు చేసి రిగ్గింగ్‌కు పాల్ప డేందుకు టీడీపీ నాయకులు కుట్రలు పన్నారని కొందరు అభిప్రాయపడ్డారు. పెమ్మసానిపై ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకోవాలని రౌడీ మూకలకు తగిన బుద్ధి చెప్పాలని గ్రామ ప్రజలు కోరారు.

కాకుమానులో ఎన్నికలు ప్రశాంతం

కాకుమాను: మండలంలోని గ్రామాలలో సోమవారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఒకటి రెం డు గ్రామాలలో కొన్ని నిమిషాల పాటు ఈవీఎం లు మొరాయించినప్పటికీ రాత్రి ఎనిమిది గం టలకు అన్ని గ్రామాలలో ఎన్నికలు ముగిశాయి. కాకుమానులో 6,155 మంది ఓటర్లు ఉండగా వారిలో 5,089 ఓటర్లు తమ ఓటు హక్కును(83 శాతం)వినియోగించుకున్నారు.

మూడు రాష్ట్రాల నుంచి వచ్చిన ఓటర్లు

తెలంగాణ, చెన్నై, కర్నాటక రాష్ట్రాలలో నివసి స్తున్న ఓటర్లు సైతం ప్రత్యేక వాహనాల్లో ఉత్సా హంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు.

మండలంలోని గ్రామాలలో నిర్వహించిన పోలింగ్ సరళిని తెలంగాణ రాష్ట్రానికి చెందిన సోమాని నాయక్ టీమ్ సభ్యులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

చేబ్రోలులో ఎన్నికలు ప్రశాంతం



చేబ్రోలు: లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సోమవారం జరిగిన పోలింగ్ చేబ్రోలు మండ లంలో ప్రశాంతంగా ముగిసింది. మండల పరి ధిలోని 13 గ్రామాల పరిధిలో సాయంత్రం ఐదు గంటలకు 82 శాతం పోలింగ్ నమోదై నట్లు అధికారులు ప్రకటించారు. పోలింగ్ సమయం ముగిసినప్పటికి ఓటర్లు బారులు తీరి ఉండటంతో మూడు ప్రాంతాల్లో రాత్రి వరకు పోలింగ్ జరుగుతూ ఉంది. చేబ్రోలు మేజర్ గ్రామ పంచాయతీలోని సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 139వ పోలింగ్ కేంద్రంలోని ఈవీఎం మొరా యించటంతో ఓటర్లు గంటన్నర వరకు వేచి ఉండాల్సి వచ్చింది. అనంతరం మొదలు కావటంతో ఓటు హక్కును వినియోగించుకు న్నారు. కొత్తరెడ్డిపాలెంలోని 124వ నెంబరు పోలింగ్ కేంద్రంలోని ఈవీఎం మొరాయిం చటంతో రీప్లేస్ చేశారు. వేజండ్ల, శలపాడు గ్రామాల పరిధిలోని పోలింగ్ కేంద్రం వద్ద కొద్ది సేపు ఈవీఎం మొరాయించింది. అనం తరం యథావిధిగా పోలింగ్ జరిగింది. చేబ్రోలు మండలం మంచాల గ్రామంలోని యూపీ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద పోలింగ్ ప్రారంభానికి ముందే ఓటర్లు పోలింగ్ బూత్ వద్ద బారులు తీరారు. వేజండ్ల జడ్పీ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద పోలింగ్ నిదానంగా జరగటంతో ఓటర్లు కొంత ఇబ్బం ది పడ్డారు. వడ్లమూడి గొడవపాలెంలోని ప్రాథ మిక పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ నాయకులు హల్‌చల్ చేశారు. పోలింగ్ కేంద్రం సమీపంలోనే ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు ప్రయత్నించారు. గొడవర్రు యూపీ స్కూల్ వద్ద రెండు పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం వరకు ఓటర్లు బారులు తీరారు. నారాకోడూరు జడ్పీ హైస్కూల్‌లో ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు. నారాకోడూరు యాదవపాలెం స్కూల్ వద్ద టీడీపీ నేతలు దురుసుగా ప్రవర్తించారు. ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన టెంట్లను తొలగించటం, ఓట ర్లను బెదిరించటం చేసినప్పటికి పోలీసులు స్పందన కరువైంది. రాత్రి తొమ్మిది గంటలకు కూడా వేజండ్ల, శలపాడు, వడ్లమూడి గ్రామాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించటం కోసం నిలబడి ఉన్నారు. సాయంత్రం ఐదు గంటలకు 82 శాతంపోలింగ్ నమోదైంది.

ఓట్ల పండుగకు పోటెత్తిన జనం

- ఓటు వేసేందుకు ఆసక్తి చూపిన ఓటర్లు
- ఆరు గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద దర్శనమిచ్చిన భారీ క్యూ లైన్లు
- వెల్లువెత్తిన మహిళా చైతన్యం
- రాత్రి వరకు కొనసాగిన పోలింగ్‌లో 76.30 శాతం ఓటింగ్ నమోదు



ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు

ప్రత్తిపాడు: ఓటర్లతో పోలింగ్ కేంద్రాలు పోటెత్తాయి. సోమవారం జరిగిన సార్వత్రిక సమరంలో ఓటర్లు తమ వజ్రాయుధమైన ఓటు హక్కును పెద్ద సం ఖ్యలో వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గం టలకు ఓటింగ్ ప్రక్రియ ప్రాంభంకానున్న తరుణం లో ఆరు గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూకట్టారు. నియోజకవర్గంలోని ప్రత్తి పాడు, పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరు కూరు, గుంటూరు రూరల్ మండలాల్లో సాయం త్రం 5 గంటల వరకు 71 శాతం పోలింగ్ నమోద య్యింది.

పోలింగ్‌కు ముందే బారులు తీరిన ఓటర్లు..

పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైన నిమిషాల వ్యవధి లోనే ప్రత్తిపాడు భవనం వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం ఓటర్లతో నిండిపో యింది. పోలింగ్ సరళిని చూస్తే మహిళల చైతన్యం అదుర్స్ అనిపించింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా మహిళలు, ఓటర్లు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మండలంలో చెదు రుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రక్రియ అంతా ప్రశాంతంగా సాగింది. గుంటూరు సౌత్



వీల్‌చైర్‌పై వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి తరలిస్తున్న బంధువు

జోన్ డీఎస్పీ మహబూబ్‌బాషా, ప్రత్తిపాడు పోలీస్ నోడల్ ఆఫీసర్ నిసార్‌బాషాలు స్పెషల్ ఫోర్సుతో బందోబస్తు నిర్వహించారు. వృద్ధులు, వికలాంగ ఓటర్లను ప్రత్యేక వాహనాలు, వీల్‌చైర్లు, రిక్షాలపై ఓటు వేసేందుకు తీసుకువెళ్లారు.

సాయంత్రం వరకు తగ్గని తాకిడి..

ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం ఆరు గంటల వరకూ కొనసాగింది. మధ్యాహ్నం భోజన సమయంలో కాస్తంత ఎండ దెబ్బకు మినహా, ఉదయం నుంచి సాయంత్రం వరకూ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీరే కనిపించారు. అధికారులు భారీ బందోబస్తు నడుమ ఈవీఎంలను బస్సుల్లో గుంటూరుకు తర లించారు.

పెదకాకానిలో ప్రశాంతంగా జరిగిన ఎన్నికలు

- 74 పోలింగ్ కేంద్రాల ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు
- పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు
- అక్కడక్కడా మొరాయించిన ఈవీఎం మిషన్‌లు
- రాత్రి 9 గంటల వరకూ కొనసాగిన ఓటింగ్



పెదకాకానిలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



నంబూరులో పోలింగ్ కేంద్రానికి వస్తున్న అంబటి మురళీకృష్ణ

పెదకాకాని: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాం తంగా ముగిశాయి. పెదకాకాని మండలంలోని 12 గ్రామాల్లో 74 పోలింగ్ బూత్‌ల ద్వారా 65,410 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే రెవెన్యూ, పోలీసు, మండల పరిషత్ అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్‌లు, తాగునీరు వంటి ఏర్పాట్లు చేపట్టారు. సమస్యాత్మకంగా ఉన్న తక్కెళ్ళపాడు గ్రామంలో ఇప్పటికే పోలింగ్‌బూత్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పెదకాకాని, వెనిగండ్ల, కొప్పురావూరు, అగతవరప్పాడు గ్రామాల్లో ఈవీఎం మిషన్లు మొరాయించడంతో ఎన్నికల నిర్వహణ రాత్రి 9 గంటల వరకూ సాగిం ది. మండలంలోని ఆయా గ్రామాల్లో పెదకాకా నిలో 21,481, నంబూరులో 15,041, తక్కెళ్ళపా డులో 7,008, వెనిగండ్లలో 6,466, ఉప్పలపాడులో 4,797, కొప్పురావూరులో 4,101, అగతవరప్పా డులో 1,963, వెంకటకృష్ణాపురంలో 1,853, అను మర్లపూడిలో 1211, తంగెళ్ళమూడిలో 623, గోళ్ళ మూడి 502, రామచంద్రపాలెంలో 363 మంది ఓటర్లు ఉన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా అధికారులు సాయంత్రం 6 గంటల వరకూ ఓటు వేసుకునే అవ కాశం కల్పించడంతో మూడు గంటల నుండే పోలింగ్ బూత్‌ల వద్దకు అధికసంఖ్యలో ఓటర్లు వచ్చి చేరుకున్నారు. సోమవారం సాయంత్రం 7 గంటల వరకూ 70.1 శాతం నమోదైంది. తక్కెళ్ళ పాడు గ్రామంలోని పోలింగ్ బూత్‌లలో వైఎస్సార్ సీపీకి చెందిన ఏజెంట్లను బెదిరించి దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి రత్నం, మండల అభివృద్ధి అధికారి బివి మల్లేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ దినేష్ రాఘవేంద్ర, ఆర్‌ఐ రాజేశ్వరి, పంచాయతీ కార్య దర్శులు, వీఆర్‌ఓలు, తదితరులు ఉన్నారు.

ఒక్కొక్కరికీ ఒక్కోలా!



యనమదలలో పోలింగ్ అధికారుల తీరును నిరసిస్తూ బూత్ ఎదుట బైఠాయించి ఆందోళన చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, మహిళలు



పోలింగ్ గది మూసేసిన అనంతరం పోలీసులతో మాట్లాడుతున్న గ్రామస్తులు, వైఎస్సార్ సీపీ నాయకులు

- పోలింగ్ అధికారుల ఓవరాక్షన్.. తిరగబడ్డ జనం
- అడుగడునా టీడీపీతో కలిసి అధికారుల కుట్రలు
- యనమదలలో సాయం ముసుగులో సైకిల్‌కు ఓటు వేసిన పోలింగ్ అధికారులు
- కోయవారిపాలెంలో ఒక్కొక్కరికీ నిబంధనలు పట్టించుకోని పోలీసులు
- ఏబీపాలెంలో పోలింగ్ కేంద్రంలోనే టీడీపీ నాయకుల తిష్ట
- ఏకపక్ష వైఖరిపై నిప్పులు చెరిగిన ఓటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు
- పలు చోట్ల కొంతసేపు నిలిచిపోయిన పోలింగ్

పోలీసుల వైఖరిని నిరసిస్తూ..

మండల పరిధిలోని కోయవారిపాలెంలో పోలింగ్ కేంద్రాల వద్దకు టీడీపీ నాయకులను సెల్‌ఫోన్లుతో పోలీసులు పంపిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకు లను మాత్రం నిబంధనల పేరుతో గేటు బయటే నిలిపివేశారు. దీంతో ఇదేమని స్థానిక దళితవాడ ప్రజలు అక్కడ విధుల్లో ఉన్న పోలీసులను ప్రశ్నిం చారు. పోలీసులతో దళితవాడ ప్రజలు మాట్లాడుతున్న సమయంలో స్థానిక చౌదరి సామాజిక వర్గానికి చెందిన టీడీపీ నాయకులు కలుగజేసుకోవడంతో ఇరువర్గాలకు మధ్య ఘర్షణ జరిగి బాహాబాహీకి దారితీసింది.

ప్రత్తిపాడు: పోలింగ్ కేంద్రాల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అధికారులు ఓవరాక్షన్ చేయడంతో ప్రజలు తిరగబడ్డారు. అధికారుల ఏకపక్ష వైఖరిని ఎండగడుతూ నిప్పులు చెరిగారు. వారి ఒంటెద్దు పోకడలను నిరసిస్తూ పోలింగ్ ప్రక్రియను నిలిపివేసి పోలింగ్ కేంద్రం బయట బైఠాయించి ఆగ్రహించారు. వివరాల్లోనికి వెళితే ప్రత్తిపాడు మండలం 165వ నంబరు పోలింగ్ బూత్‌లో మధ్యాహ్నం సమయంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వృద్ధులు బారులు తీరారు. ఓటు ఎలా వేయాలో అర్థం కాని కొందరు వృద్ధులు ఓటు ఎలా వేయాలంటూ అక్కడే విధుల్లో ఉన్న పీవో కె. సుజాతను అడిగారు. దీంతో సుజాత వారికి ఓటు ఎలా వేయాలో వివరించకుండా ఆమే స్వయంగా ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లోనికి వెళ్లి ఎం పీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై బటన్ నొక్కారు. ఇలా అవకాశం వచ్చినప్పుడల్లా పలువురికి సైకిల్ గుర్తుపై బటన్ నొక్కుతూ ఉన్నారు. ఓ మహిళ కూడా ఓటు ఎలా వేయాలో తెలియక తన వెంట సహాయకులను తెచ్చుకుంది. వారిని పీవో అనుమతించలేదు. దీంతో మహిళ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని పీవోకు సూచించిం ది. కానీ పీవో మాత్రం సైకిల్ గుర్తుపై ఓటు వేసిం ది. దీంతో సదరు మహిళ విషయాన్ని ఇదేమని పీవోను ప్రశ్నించింది. అదంతేలే అంటూ పీవో అడ్డ గోలుగా సమాధానం చెప్పింది. దీంతో ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పీవో తీరుపై నిప్పులు చెరిగారు. ఇలా ఎన్ని ఓట్లు వేశారని నిలదీయగా, ఓట్లు సైకిల్‌కు వేసిన మాట వాస్తవమేనని సుజాత ప్రజల ముందు అంగీకరించారు. ఇంత అన్యాయం గా పోలింగ్ నిర్వహించడానికి వీల్లేదని, మరలా వారందరితో ఓట్లు వేయించాలంటూ నాయకులు, ప్రజలు పోలింగ్ కేంద్ర బయట మండుటెండలో బైఠాయించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ సోమేశ్వరరావు ఎంతనచ్చజెప్పేందుకు ప్రయత్నిం చినప్పటికీ ఫలితం లేకపోయింది. ఆమె పోలింగ్ కేంద్రంలో ఉండటానికి వీల్లేదంటూ స్థానికులు భీష్మించడంతో ఎస్‌ఐ ఆర్వో శ్రీకర్‌కు ఫోన్ చేసి విష యాన్ని వివరించారు. స్పందించిన ఆయన ఆమెను పోలింగ్ విధుల నుండి తప్పించి, ప్రత్తిపాడు తహశీ ల్దార్ కార్యాలయానికి పిలిపించడంతో పోలింగ్ తిరిగి మొదలయ్యింది.

రాజీనామా చేసిన వలంటీర్లు ఉంటున్నారంటూ..

ప్రత్తిపాడులోని పోలింగ్ కేంద్రాల వద్ద రాజీ నామా చేసిన వలంటీర్లు ఉంటున్నారంటూ టీడీపీ నాయకులు అభ్యంతరం చెప్పడంతో వైఎ స్సార్‌సీపీ నాయకులకు టీడీపీ శ్రేణులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ప్రత్తిపాడు గ్రామానికి చెందిన నాయకులు సామరస్యంగా మాట్లాడు కుంటున్న సమయంలో మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి శివరాంప్రసాద్ జోక్యం చేసుకోవడం తో వివాదం పెరిగింది. ఇరువర్గాలు ఘర్షణకు దిగాయి. అసలు మీ ఊరు ఏక్కడ.. మీరు ఇక్క డకు వచ్చి గొడవలు పెట్టేది ఏంటంటూ వాగ్వా దానికి దిగారు.

కొత్తమల్లాయపాలెంలో నిలిచిన పోలింగ్..

ప్రశాంతమైన కొత్తమల్లాయపాలెం గ్రామంలోనూ ఓ ఎన్నికల అధికారిణి చేసిన హడావిడితో గ్రామ స్తులు రివర్స్ అయ్యారు. ఓటు హక్కు వినియో గించుకునేందుకు వచ్చిన వ్యక్తికి పోలింగ్ ఏజెంట్లు ఎవ్వరూ అభ్యంతరం తెలియజేయకపోయినప్ప టికీ, మహిళా ఎన్నికల అధికారి అభ్యంతరం తెలిపారు. దీంతో నాయకులు ఆ అధికారిని నిలదీ శారు. ఇదేం తీరంటూ మండిపడ్డారు. తీవ్ర వాగ్వాదం అనంతరం స్థానికులు పోలింగ్ ప్రక్రి యను అడ్డుకోవడంతో ఆర్వో శ్రీకర్ ఆమె స్థానం లో వేరొకరికి సంబంధిత బాధ్యతలు అప్పగించ డంతో వివాదం ముగిసి, పోలింగ్ తిరిగి ప్రారం భమయ్యింది.



పోలింగ్ అధికారి కె.సుజాతను విధుల నుంచి తప్పించి బయటకు తీసుకుని వస్తున్న పోలీసులు, అధికారులు



ఏబీ పాలెంలో పోలింగ్ కేంద్రాల వద్ద కుర్చీలు వేసుకుని కూర్చున్న టీడీపీ నాయకులు



కోయవారిపాలెంలో పోలింగ్ కేంద్రాల వద్ద కుర్చీలు వేసుకుని కూర్చున్న టీడీపీ నాయకులు

పొన్నూరులో ప్రశాంతంగా పోలింగ్

- సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసినా కొన్ని కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు
- ఓటు వినియోగించుకున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థులు
- నియోజకవర్గంలో పోలింగ్ సరళిని పరిశీలించిన అంబటి మురళీకృష్ణ



పొన్నూరులో ఓటర్లకు అభివాదం చేస్తున్న అంబటి మురళీకృష్ణ

పొన్నూరు: అసెంబ్లీ ఎన్నికలు పొన్నూరు నియోజక వర్గంలో సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఒకటి, రెండు ప్రాంతాల్లో ఈవీఎంలు, వీవీప్యాడ్‌లు మొరా యింపు మినహా నియోజకవర్గం అంతటా ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. పట్టణంలోని నిడుబ్రోలు జెడ్పీ హైస్కూల్ లోని బూత్ నంబర్ 214తో పాటు పలు కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయిం చటంతో ఓటర్లు కొంతసేపు ఇబ్బంది పడ్డారు. ఎలాం టి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఉదయం మందకొ డిగా ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 2 గంటలకు పుంజుకుంది. సాయంత్రం 6 గంటల వరకు జోరుగా సాగింది. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణంలోని కొన్ని కేం ద్రాల వద్ద పోలింగ్ ముగిసినప్పటికీ.. ఓటర్లు బారులు తీరి కనిపించారు.



వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి తీసుకువస్తున్న కుటుంబ సభ్యులు

పోలింగ్ సరళి ఇలా...

నియోజకవర్గంలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం 9 గంటలు వరకు 7.72 శాతం, 11 గంటల వరకు 22.07 శాతం, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 37.03 శాతం, 3 గంటల వరకు 52.11 శాతం, సాయంత్రం 5 గంటల వరకు 67.66 శాతం. 6 గంటల వరకు 70.93 శాతం, 7 గంటల వరకు 73.84శాతం పోలింగ్ నమోదైంది.



దివ్యాంగుడిని పోలింగ్ కేంద్రానికి తీసుకువస్తున్న కుటుంబ సభ్యులు

ఓటు వినియోగించుకున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థులు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వైఎస్సార్ సీపీ గుం టూరు ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య దంప తులు పట్టణంలోని 215 బూత్‌లో తమ ఓటును వినియోగించుకున్నారు. పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలోని 154 బూత్‌లో ఓటు వినియోగించుకు న్నారు. అనంతరం నియోజకవర్గంలోని మునిపల్లె, పచ్చలతాడిపర్రు, పెదకాకాని మండలంలోని తక్కెళ్ళ పాడు, ఉప్పలపాడు, వెంకటకృష్ణాపురం, నంబూరు, కాకాని, వెనిగండ్ల, కొప్పురావూరు, అగతవరప్పాడు గ్రామాల్లో ఓటింగ్ పరిశీలించి ఓటర్లకు అభివాదం చేశారు.



ఓటు వేసేందుకు వెళుతున్న వృద్ధులు

ఆర్వో కార్యాలయం నుంచి..

సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ పనితీరును ఆర్వో ఎ.ల క్ష్మీకుమారి పరిశీలించారు. పోలింగ్ పరిస్థితి, ఓటింగ్ పరిశీలన, పోలీసు బందోబస్తు పర్యవేక్షించి అధికా రులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వస తులు కల్పించారు.



పట్టణంలో పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు

ప్రశాంతంగా పోలింగ్

- అత్యధిక సంఖ్యలో ఓటు వినియోగించుకున్న మహిళలు
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్
- ఉదయం నుంచి రాత్రి వరకూ కొనసాగిన పోలింగ్
- రెండు చోట్ల టీడీపీ రౌడీ మూకల దాడులు
- దేహశుద్ధి చేసిన ప్రజలు.. పోలీసులకు అప్పగింత



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్

గుంటూరు రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం మండలంలో పోలింగ్ ప్రశాంత వాతా వరణంలో జరిగింది. అత్యధికంగా మహిళలు ఉదయం 6 గంటల నుంచి పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. మండలంలో ఏ బూత్‌లో చూసినా ఉదయం నుంచి సాయంత్రం వరకూ మహిళలు క్యూలైన్లలో బారులు తీరారు. పెద్ద సం ఖ్యలో మహిళలు తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు బారులు తీరటంతో టీడీపీ నాయ కులు సైతం జగనన్న సంక్షేమ పథకాల రుణం తీర్చుకుంటున్నారని చర్చించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకూ పోలింగ్ జరుగు తూనే ఉంది. పోలింగ్ మొదటి దశలో ఒకటి రెండు చోట్ల మినహా ఈవీఎంలు అన్ని చోట్ల నిర్విరామం గా పనిచేశాయి. ఒకటి రెండు చోట్ల సుమారు అర గంట సమయం పాటు ఈవీఎంలు మొరాయిం చాయి. అనంతరం మరలా కొనసాగాయి. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. మండలంలో సుమారుగా 89 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు తెలి పారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన బలసాని

ఉదయం విజయవాడలో తన ఓటుహక్కును వినియోగించు కున్న ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను సంద ర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్దనున్న పోలింగ్ ఏజెంట్లను కలిసి పోలింగ్ సరళిని కనుక్కున్నారు. పోలింగ్ సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఎటువంటి అసాంఘిక సంఘటలను జరగకుండా చూడాలని పోలీసులను కోరారు. పోలింగ్ కేం ద్రాల వద్దకు వచ్చిన బలసానిని స్థానిక నాయ కులు కలిసి పోలింగ్ సరళి తదితర విషయాలను వివరించారు. పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు పోలింగ్ అధికారులను అడిగి ఎమ్మెల్యే అభ్యర్థి తెలుసుకున్నారు.

రౌడీ మూకలకు దేహశుద్ధి.. పోలీసులకు అప్పగింత

అంకిరెడ్డిపాలెం గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్దకు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని మనుషులు సుమారు 40 మంది వచ్చి అలజడి సృష్టించాలని చూశారు. దీం తో స్థానికులు అడ్డుకుని వారికి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలిసులకు అప్పగించారు.

పోలింగ్ కేంద్రాల్లో మొరాయించిన ఈవీఎంలు

ప్రత్తిపాడు: నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రా లలో ఈవీఎంలు మొరాయించడంతో ఓటర్లుకు నిరాశ ఎదురైంది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కావలసిన పోలింగ్ కొంత సేపు ఆలస్యంగా ప్రారంభ మైంది. మండలంలోని వంగిపురం, ప్రత్తిపాడు, రావి పాటివారిపాలెం, కోయవారిపాలెం గ్రామాల్లోనూ, పెదనందిపాడు మండలంలోని కాకుమాను మం డలం కొమ్మూరు, కాకుమాను, పెదనందిపాడు మం డలంలోని నాగులపాడు, పమిడివారిపాలెం, వట్టిచెరు కూరు మండలంలో చమళ్లమూడి, గుంటూరురూరల్ మండలంలో అంకిరెడ్డిపాలెం, స్వర్ణభారతి నగర్ తదితర గ్రామాలలోని పోలింగ్ బూత్‌లలో కొంతసేపు ఈవీఎంలు మొండికేశాయి. విషయం తెలుసుకున్న రిటర్నింగ్ అధికారి పి.శ్రీకర్ యుద్ధ ప్రాతిపదికన స్పం దించారు. ప్రత్యేక బృందాలను పోలింగ్ కేంద్రాలకు పంపి ఈవీఎంలు, వీవీప్యాట్‌లలోని సాంకేతిక సమ స్యలను పరిష్కరించారు. అయినప్పటికీ సమస్య పరి ష్కారం కాని కొన్ని మిషన్లను అధికారులు మార్చి వాటి స్థానంలో వేరే మిషన్లు ఏర్పాటు చేశారు. దీంతో ఉదయం సుమారు రెండు మూడు గంటల పాటు పలు పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రారంభం కాక పోవడంతో ఓటు వేద్దామని ఆత్రుతగా ఉదయం ఆరు గంటలకే పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చిన ఓటర్లు తీవ్ర నిరాశకు గురయ్యారు. చివరకు ఎండకు నిలబడ లేక అనేక మంది ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించుకోకుండానే వెనుదిరగాల్సి వచ్చింది. నాగు లపాడులో ఈవీఎంలు పనిచేయక పోవడంతో పాటు ఓటింగ్ ఆలస్యంగా సాగుతుండటంతో రాత్రి ఏడు న్నర గంటలకు కూడా ఓటు వేసేందుకు ప్రజలు క్యూలైనుల్లో బారులు తీరి ఉన్నారు.